# ఎన్నికలే సర్వస్వం-అధికారమే ఆదర్శం!

## రాజకీయ పునాదులపై కాంగ్రెస్ సంస్థబలం పరిమితమైపోయింది-వ్యక్తుల ప్రాబల్యం పెరిగింది-అదే నేటి శోచనీయస్థితికి దారితీసింది!

కాంగ్రెస్ పార్టీ విషయం మరింత విచిత్రంగా తయారైంది. ఎంతోకాలం అధికారంలోవుండి, అధికారంలో వుండటమే రాజకీయంగా ఒంటబట్టించుకున్నవారు పార్టీలో అధికంకావటం, ప్రజాస్వామ్యంలో ఎన్నికలద్వారానే అధికారం లభిస్తుంది కావున, పార్టీని అయిదేండ్ల కొకసారి ఎన్నికలు నిర్వహించే యంత్రంగా మాత్రమే రూపొందించటంతో సిద్ధాంత, నైతిక, సాంఘిక విలువలతో మేళవించబడిన సజీవపార్టీగా, ప్రజల నిత్యజీవిత గమనంతో దైనందిన సంబంధంవుంటూ వారి మనో వైఖరిని రూపొందించేపార్టీగా మనలేక పోవటంతో, ఎన్నికలు నిర్వహించి, ఎట్లాగో ఓట్లు సీట్లు తెచ్చే మనుషులతో పార్టీ పైనుండి క్రిందికి నిండిపోయింది. సిద్ధాంత పాలసీల విశ్వాసాలతో పార్టీకి ప్రజలతో సంబంధం లేనప్పుడు అధికారంలోవున్న ఏ పార్టీ అయినా అధికార స్థానబలంతో బ్రతుకుతుంది.


> **మధ్యంతర ఎన్నికలు ఒక సమీక్ష**
> **-2-**
> **శ్రీ జి. సి. కొండయ్య**

కాంగ్రెస్‌పార్టీకి ఇదే జరిగింది. అధికారంలో వున్నవారికి స్థానికంగా ఓట్లు సీట్లు తెచ్చే ఒకరకమైన పెత్తందార్లతో లింకుకుదిరి- ప్రజాసంబంధం మంత్రుల రాకపోకల పాలనా సంబంధంగా తయారై పైన చెప్పిన రకాలతో నిండిపోయి అంతర్గత పెనుగులాటకు రంగస్థలం అయిపోవటంతో రాజకీయ విశ్వాసాలు అదృశ్యమై- సభ్యత్వం, కమిటీలు, పదవులు అన్ని కాగితాలపై రికార్డుగానే వుండిపోవటం జరిగింది.

ఇట్టి దీనావస్థలోపడిన పార్టీకి ధ్యేయం అధికారమేకాని, అధికారం ఏదో ఆదర్శమును సాధించను సాధనగా వుండలేదు. అలా అధికారానికి ఎట్టిమార్గాలయినా వర్జ్యాలేదనే పరిస్థితి ఏర్పడి, ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయానికివారికి పార్టీసిద్ధాంతం విశ్వాసంపైవున్న నమ్మకాలుకాక ఇతర అవాంఛిత పద్ధతులపై ఆధారపడ్డాయి. అసలు పార్టీకే తన ధ్యేయం ఏమిటో లేనప్పుడు అభ్యర్థుల నిర్ణయం ఇంకోరకంగా వుండలేదు. ప్రాంతం, ఆ ప్రాంతంలో కులం, అతడికి ధనం ఖర్చుపెట్టేశక్తి, పార్టీలో అంతర్గతంగావున్న ముఠాబలం వగైరాలు నిబంధనలు అయినాయి. ఏ పార్టీఅయినా సిద్ధాంత విశ్వాసాలకుదూరం అయినపుడు యింతకన్నా ఇంకోరూపంలో రాణించలేదు. ఈ రూపంతో పార్టీ కొంతకాలం కాగానే నెట్టుకొచ్చింది. ఈ క్రమంలో పడినపిదప అధికారం, అధికారమును పోషిస్తుందికావున ఎట్లాగో అధికారాన్ని చేపట్టలేదా లు అన్నీ అదే పరిష్కరిస్తుందనే భ్రమలలోపడిపోయారు. కాని అధికారమేకాదు, సృష్టిలో ప్రతిశక్తికి రెండు లక్షణాలున్నాయి. ప్రమాణం (Quality) ఎప్పుడూ పరిమాణమును పోషిస్తుంది (Quantity). ప్రమాణంలేని పరిమాణం దాని నది మింగివేస్తుంటుంది. అధికారమూ అంతే. అందులోనూ ప్రజాస్వామ్యంలో ప్రజలచే రూపొందించబడే అధికారం పెత్తందారులపై ఆధారపడి అట్టేకాలం వుండజాలదు. వారు క్రింద ప్రజలకు దూరం అయినపుడు పార్టీ మొత్తం ప్రజలకు దూరంఅవుతుంది. వారికి అధికారంమాత్రమే ఆదర్శం కావున అధికారపార్టీలో వుండటం సంభవించింది. పార్టీ అధికారానికి దూరమైనపుడు వీరూ పార్టీకి దూరమై అధికారం దొరికేచోట కన్పిస్తుంటారు.

మధ్యంతర ఎన్నికలలో నిమగ్నమైన నాలుగు రాష్ట్రాలు గత రెండేళ్లలోనిత్య ఈ

—కొరవ 6 వ పేజీలో


# సోనా

(కాల్షియం అమ్మోనియం నైట్రేట్-25%N)

## ఈరకంఎరువుల్లోకల్లా నిజంగా సొదు పైనది

అలాగే ఇంకా స్పష్టంగా వివరిస్తాను:

సోనాలో ఎక్కువ నత్రజనివున్నట్లు మీకు తెల్సిందే. అంటే, పూర్వం మామూలు (క్యాన్) 20.5%N నుండి టన్నులు వాడిన చోట ఇప్పుడు 4 టన్నుల సోనా మాత్రమే వాడితే చాలు. మంచిఫలితాలనిస్తుంది. ఎరువును తక్కువ మోతాదులో వాడవలసివున్నమాట. రవాణాచేసేందుకు, నిల్వచేసేందుకు కూడా ఖర్చు తక్కువే. అయితేనేం, పంటమాత్రం పుష్కలంగా పండుతాయి.

సోనా మీకెంత లాభసాటో చూడండి:

| | టన్ను వెల కిలు ద్వారా | నిల్వకు రవాణాకు టన్నుకయ్యే సుమారు ఖర్చు | వడిన మొత్తం | మొత్త వెల |
|---|---|---|---|---|
| మామూలు CAN 20.5%N | రూ॥385 | రూ॥ 30 | 5 టన్నులు | రూ॥2075 |
| సోనా CAN 25%N | రూ॥465 | రూ॥ 30 | 4 టన్నులు | రూ॥1980 |

సోనా ధర రూ॥95 తక్కువ కేక 4.6%

సోనా ఎరువు ముమ్మరంగా అమ్ముడవుటకుగల కారణాలు:

సోనా రెండు విధాల పనిచేసే ఎరువు! మొక్కలు త్వరగా, దిటవుగా పెరిగేలా చేస్తుంటుంది. సోనా అన్నిరకాల భూములకు మంచిదే. దీనితో భూములకు మొక్కలు గ్రోత్సహింది. దీనిలోని కాల్షియం దీనితో పాటు భూసారాన్ని వృద్ధిచేస్తుంది. సోనా ఎరువు వరి, చెరుకు, వనువు మిరప, వేరుశెనగ, పొగాకు, జొన్న, ప్రత్తి, మొక్కజొన్న మొ॥ పంటలకు, మరియు కాఫీ, కాయగూరలు, పళ్లతోటలకు పెట్టింది పేరు. సోనా నిలవసాధ్యమైంది. వాడేటప్పుడు, నిల్వచేసే టప్పుడు ప్రత్యేక రక్షణ అక్కర లేదు. తేమను పీల్చు. పెంపకం.దీనా పాలిథీన్ లైనింగున్న సంచుల్లో ప్యాక్ చేయబడుతోంది.

ఈ రోజునుండి సోనా ఎరువునే వాడండి.

సోనాకోసం మీ ఆర్డర్లు నేడే పంపండి:
సేల్స్ మేనేజర్,ఫెర్టిలైజర్ అండ్ కెమికల్స్ డివిజన్.
హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్, 4, ఫెర్లీప్లేస్, కలకత్తా-1.

SONA సోనా-పైర్లు ఏపుగా పెరుగుటకు మంచి శక్తివంతమైన ఎరువు.

